


శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


సంపుటి : 05

సంచిక : 05


మార్గశిర పౌర్ణమి

డిసెంబర్ 29, 2020


## నేపథ్యం : అనంతమైన పద సేవ


| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | ఈ స్పీచ్ లో శ్రీ సార్ అన్ని జీవులలోని పరమాత్మను గుర్తిస్తూ చేసే సేవ వలననే భగవంతునికి ప్రీతిపాత్రులమావుతము అనీ, దానికి కావలసిన సంస్కారము నైతిక పరివర్తన, మానవత్వము మరియు మహనీయుల సాంగత్యము అని తెలుపుతున్నారు.<br>http://saimastersevatrust.org/Speeches/Ananthamaina_Pada_Seva.mp3 |
|---|---|


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నీ పాద కమల సేవయు - నీ పాదార్చకుల తోడి నెయ్యము !


నితాంతాపార భూత దయయును - తాపస మందార నాకు దయ సేయగదె !!



సద్గురు సుబ్బరామయ్య మహారాజ్ సమాధి


**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ టైటిల్స్ లను క్లిక్ చేయండి.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# సంపాదకీయం

## అనంతమైన పదసేవయే ఉత్తమ ధ్యాన మార్గం

ధ్యానము ద్వారా ధ్యేయము సాధించే మార్గంలో కృతజ్ఞత-ధర్మనిరతి రెండు చక్రాలుగా క్రిందటి సంచికలో మనం వివరించుకున్నాము. కృతజ్ఞత-ధర్మనిరతి చక్రాలు గా కలిగిన బండి తో మన ప్రయాణం సాధించే మార్గం “అనంతమైన పదసేవ”, “అనంతమైన సద్గురు / భగవత్ పదసేవ” అని ఈ సంచికలో మనం గుర్తిద్దాము. అదే సద్గురు ధ్యానం నిలుపుతూ, సద్గురు సన్నిధిని చేర్చి ఉత్తమ జీవన మార్గము లేదా ఉత్తమ ధ్యానమార్గం అని మహాత్ముల ఆచరణ మనకు తెలుపుతోంది.

60 సంవత్సరాలు మరుగు లేకుండా అనుభవము అనే భాషతో ఎందరో భక్తులను ఆదరిస్తూ అన్ని జీవుల సేవతో నిత్యక్రమం గడిపిన **శ్రీ సాయినాధుడు**, కుగ్రామమైన శిరిడీకి అందరూ నిద్రించే ఎంతటి రాత్రి సమయంలో వచ్చినా సరే ఆ భక్తుల సేవ కై “కౌన్ రే” అని అటెండ్ అయ్యేవారు. అట్లే **శ్రీ వెంకయ్యస్వామివారు** వారి సేవకులైన చలమానాయునికి సేద్యపు పనులు చేసిపెట్టడం, ఎందరో భక్తుల అనారోగ్యాలను తన శరీరంపై తీసుకొని లెక్కలేనన్ని సార్లు వారికి సేవ చేయడము వారి చరిత్రలో చూడవచ్చు. **శ్రీ భరద్వాజ మాస్టారు** తమ జీవన

పర్యంతం సాయినాధుని గొప్పతనాన్ని తనచుట్టూ చేరిన వారికి పంచి, వారి కష్టాలు-కోరికలు తొలగే మార్గ సారధిగా జీవించారు. శ్రీ సాయి గురించి విస్తృతంగా ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి సేకరించి, తన సమయాన్ని జీవితపర్యంతం స్వలాభ అపేక్ష లేకనే అన్ని జీవులకు సాయి కృపను కలగటానికి సారధిగా వారి జీవితమంతా వెచ్చించి, సాయి మార్గము అనే వారధి నిర్మించి అందరినీ ఆ మార్గం గుండా వెళ్ళమని చివరి వారు తనను తీసుకుపోతే చాలనీ చెప్పి అట్లే జీవించారు. అదే రీతిన **శ్రీ సుబ్బరామయ్య సార్** జీవితం కూడా “నీ భక్తుల దాసుని కరుణించుము శ్రీహరి”, “అనంతమైన మీ పద సేవను కోరితినో దేవా”, “పరోపకారార్ధం ఇదం శరీరం”, “అన్ని జీవులలో వెంకయ్య ఉన్నారని వ్రాసుకోవయ్యా” మొదలగు వాక్యాల సమ్మేళనంగా, సజీవ సొదాహరణగా నిలచింది అని ఈ క్రింది సంఘటనలలో గుర్తించగలము.

గొలగమూడికి, సాయిమాస్టర్ నిలయంకూ వచ్చే ఎందరికో ఎంతో శ్రమతో తో ఏర్పాట్లు చేయడం, కొందరు సన్నిహిత భక్తులు పని ఒత్తిడి లో ఉంటే వారి పనులు కూడా సార్ చేయటం సార్ కి సర్వసాధారణం. సార్ తమ కృతజ్ఞతలు స్వామికి వ్యక్తపరచడంలో అనుక్షణం, ప్రతిదినం ఏ విధంగా

చేశారు అనేది “అనంతమైన పద సేవ / నీ భక్తులు దాసుని కరుణించుము శ్రీహరి” అనే ఈ శీర్షిక లో వివరంగా స్మరించుకుందాం!

# శ్రీ సార్ తో భక్తుల అనుభవాలు

ఓం శ్రీ సాయిరాం

**పూజ్య గురు బంధువులకు నమస్కారములతో వెంకటేశ్వరరావు (హైదరాబాద్) వ్రాయుట :**

నేను 2009 వ సంవత్సరం లో సార్ తో హైదరాబాదు లో ఇల్లు కొనుక్కోవాలని అని అడిగితే స్వామి దగ్గర గాని, ఇంట్లో పూజించే పటాల వద్ద గాని చీటీలు వేసి కొనమని వస్తే కొనుక్కోమని చెప్పారు. 2010లో అలా చీట్లు వేస్తే ఒక స్థలం కొనమని వచ్చింది. కానీ అది రేటు ఎక్కువగా ఉండటం వలన సార్ తో నేను అందులో ఒక పార్ట్ మాత్రమే తీసుకుంటాను, మొత్తం తీసుకోలేను అని చెప్పను. సార్ “స్వామి తీసుకో అని చెప్పిన స్థలం కాబట్టి తీసుకోవాలని, ఎంత డబ్బులు తగ్గింది?” అని అడిగారు. మూడు లక్షలు తగ్గితే అవి నా అకౌంట్ లో వేసి నాతో ఆ స్థలం కొనుక్కోమని చెప్పినారు. ఇలా నాకు ప్రతి పనిలో, ప్రతి విషయంలో కూడా సర్వవేళలా సహాయం చేస్తున్నారు. నాకు శక్తి ప్రసాదించి పదిమందికి ఉపయోగపడేలా తీర్చిదిద్దమని ప్రార్థిస్తున్నాను.

**సాయికి వాళ్ళ కుటుంబానికి శ్రీ సార్ ఎన్నో రీతుల సహకరిస్తూ నడిపించిన కొన్ని సంఘటనలను ఇచ్చట స్మరించు కుంటున్నాడు.**

శ్రీ సార్ బ్రహ్మం గారి మఠం వద్ద సత్సంగం లో స్వామి కృప కలిగితే **"అన్ని వారే చూసుకుంటారు, మనను వారి ఇష్ట ప్రకారం నడిపిస్తారు, మన భాద్యత వారే వహిస్తారు"** అని చెప్పారు. లక్ష్మి గారు (దమ్మపేట) స్వామి కృప ఎలా కలుగుతుంది సార్? అని అడిగారు. **శ్రీ సార్ "మీరు నెల నెల గొలగమూడి రండమ్మ ! స్వామి కృప కలుగుతుంది"** అని చెప్పారు. మొదటి నెల అలానే వచ్చారు. అప్పుడు అన్నశాలలో (బయట) తినడం వల్ల లక్ష్మి గారికి అనారోగ్యం అయింది. గొలగమూడి వచ్చినప్పుడల్లా బయట తినడం, ఇలా అనారోగ్యం కావడం అయితే ఇబ్బంది అని, 'ఇంక రాలేను సార్' అని చెప్పి సార్ కి లెటర్ రాశారు.

శ్రీ సార్ రిప్లై లో స్వామి సన్నిధిలో గడపడానికి బయట తినడం వల్ల ఇబ్బంది అయితే మీరు మా ఇంట్లో ని ఒక రూమ్ లో వంట చేసుకుని తింటూ స్వామి దర్శనము, సేవ చేసుకోవచ్చు. ఆ రూమ్ మీకే ఇచ్చేస్తాను. అలా చేయాలి కానీ స్వామి సన్నిధిని వదులుకోవద్దు అని చెప్పి రాశారు.

1. శ్రీ సార్ ఇంట్లోనే ఒక రూమ్ అప్పటినుండి భక్తులకి, స్వామిని దర్శించి వంట చేసుకొని సేవించుకునే భక్తులకు, అక్కడ వండుకుని ఉండేందుకై శ్రీ సార్ ఇచ్చి వేశారు. "నీ భక్తుల దాసుని కరుణించుము శ్రీహరి" అన్న

రీతిలో శ్రీ సార్, భక్తులకు స్వామిని సేవించుకొనే అవకాశం కలిగించడం కోసం తన స్వంత ఖర్చుతో నిర్మించుకొన్న రూమ్ ను ఇవ్వటమే కాక ఆ రూమ్ లో గ్యాస్, వంటపాత్రలు మొ|| అవసరమైన వసతులు అన్నీ arrange చేసి సహకారం అందిచటం శ్రీ సార్ కే చెల్లింది. సార్ తాము చేసిన సేవకు ఏనాడూ ధన సహాయం ఆశించలేదు, అడగలేదు. సార్ మాత్రమే గాక సార్ కుటుంబసభ్యులు ఎవరికీ అలాంటి ఆలోచన సార్ భౌతికంగా ఉన్నప్పుడే గాక, సార్ సమాధి అయిన తర్వాత కూడా లేదు. వచ్చిన వాళ్ళు శ్రీ స్వామివారి సేవ చేసుకుని వెళితే శ్రీ సార్ ఎంతో తృప్తి వాడేవారు.

2. సాయి సుబ్రహ్మణ్యంకు ఒక సమయంలో అనారోగ్యమై ఒకసారి (మైనర్) హార్ట్ ఆపరేషన్ అవసరం అనుకున్నప్పుడు శ్రీ సార్ "నీకు అవసరమైతే 50,000 రూపాయలు నేను ఇస్తాను" అని సాధారణంగా (casual గా) అన్నారు. తరువాత ఆపరేషన్ అవసరమన్నప్పుడు అడగకనే శ్రీ సార్ 50 వేల రూపాయలు అప్పటికప్పుడు బ్యాంకుకు వెళ్లి తీసుకోమని ఇచ్చారు. సత్య సంధులు శ్రీ సార్, స్వామి ని / తనను ఆశ్రయించి ఉన్న భక్తుల కష్టాలను తనవిగా భావించి అడుగకనే సేవ / సాయం అందివ్వటం శ్రీ సార్ కు సహజ దివ్య గుణము.

3. సాయి సుబ్రహ్మణ్యం కు PhD లో సీటు వచ్చాక అక్కడ చదువుకునేటప్పుడు అన్నం మొదలగునవి అరగక ఉంటే, శ్రీ సార్ ఒక రోజు సత్సంగానికి ఒక కవర్ లో ఏదో (మూట) తీసుకొని వచ్చారు. ఆ మూట సత్సంగం తర్వాత సాయికి ఇస్తూ “ఇది ఆడించిన బియ్యం రవ్వ. నీవు రోజు ఇది వండుకుని రాత్రి తిని హాయిగా నిద్రపో” అని చెప్పారు. అలా ఏమీ అడగకనే ఎంతో శ్రమించి తన పరిధిలోకి వచ్చిన వారందరిలో స్వామిని దర్శించి వారి సాయం అందించేవారు. అది సాయికి ఆశీస్సులే కాకుండా దివ్యమైన ఔషధంగా పని చేసి, అప్పటిలో అరుగుదల, నిద్ర వంటి అతని ఇబ్బందులు తొలగాయి. కరుణాసముద్రులు, సర్వసమర్దులే కాక, అంతటి సాధారణత్వం నరనరాలలో జీర్ణించుకుని సద్గురుసేవ చేసే ఉత్తమ మార్గదర్శకులు శ్రీ సార్.

4. ఆ సమయంలో సాయికి ఉడికించిన కూరలు కూడా సరిగా అరగకుండా ఉంటే, సాయి Chenni వెళ్ళేటప్పుడు శ్రీ సార్ ఇంట్లోనుండి వారి మిక్సీ బయటకు పట్టుకుని తీసుకు వచ్చి సాయికిచ్చి కూరలు ఉడికించాక మిక్సీ వేసుకొని తినమని, ఫ్రూట్ జ్యూస్ మొ|| చేసుకోడానికి ఉంటుంది అని, అలా చేసి ఆరోగ్యం ఎలా ఉందో చెప్పమని చెప్పి తీసుకెళ్లమన్నారు. అసలు సార్ ను సాయి ఏమీ అడగకనే, కనీసం ఇది అవసరం ఉంటుందని కూడా

అనుకోకనే  ఇలా అవసరమైనది, సార్ వ్యక్తిగతమైన వస్తువులను, ధనాన్ని, శ్రమను వెచ్చించి చేయడం "సార్ అనంత పద సేవలో భాగం". నిజానికి శ్రీ సార్ జీవితమే "అనంతమైన పదసేవలో భాగంగా చూసిన వారికందరికీ తేట తెల్లమైన విషయమే.

5. ఆ సమయంలోనే సాయికి మోషన్ అయ్యేది కాదు.  సాయితో శ్రీ సార్ దాని వల్లనే అన్ని ప్రాబ్లమ్స్ వస్తాయి అని చెప్పి, ఎనిమా తీసుకోవచ్చని సలహా ఇచ్చి, ఎలా తీసుకోవాలో సాయికి తెలియకుంటే శ్రీ సార్ చేసి చూపించి నేర్పించారు.  ఇతరుల ఆరోగ్యాన్ని కాపాడు కోవడంలో,  స్వామికి వారు వినియోగించ కలగడానికి  శ్రీ సార్ చేసిన కృషి అనన్యము.

6. Ph.D. చేసేటప్పుడు మొదటి సంవత్సరంలో సాయి సుబ్రహ్మణ్యం వారం వారం శ్రీ స్వామివారి సన్నిధికి వస్తుంటే శ్రీ సార్ ప్రోత్సహించే వారు. అతని ఆరోగ్యం కూడా స్వామి వారు తగ్గిస్తారు అని చెప్పేవారు. సంవత్సరానికి కొంత ఆరోగ్యం చేకూరటం,  Ph.D.సూపర్వైజర్ వర్క్ జరగడానికి నెలకు ఒకసారి మాత్రమే గొలగమూడి వెళ్ళమని చెప్పడం జరిగింది. శ్రీ సార్ ఈ మార్పులకు ముందే అలా నెలకొక సారి రమ్మని మార్చి  చెప్పారు. సాయికి వారం వారం వచ్చే అలవాటు నుండి, నెలకు ఒక్కసారి మాత్రం రావటం చాలా  ఇబ్బందిగా ఉండేది. సాయికి సార్ సందేశం ప్రతి చిన్న విషయంలో

లేకుంటే చాల బాధగా, భయంగా ఉండేది. సాయి చింత తొలగించుటకు , ధైర్యం ఇవ్వడానికి రోజుకొక లెటర్ వ్రాసి పోస్ట్ చేసేవారు శ్రీ సార్. ఎంత పని ఒత్తిడిలో ఉన్నా శ్రీ సార్ **“ఈరోజు ఒక్క క్షణం తీరిక లేదు. ఏమీ వ్రాయ లేకుండా ఉన్నాను, నీవు వ్రాయలేదు అనుకుంటావని వ్రాస్తున్నాను”** అని చెప్పి ఆ లెటర్ పోస్ట్ చేసేవారు. ఇలా కొన్ని నెలల పాటు తన భక్తులకు రోజుకు ఒక లెటర్ కు సమయం కేటాయించి రాయడం, పోస్ట్ చేసే శ్రమ తీసుకుని చేయడం, అంతటి శ్రద్ధ వహించడం శ్రీ సార్ కే చెందింది.

**పరేంగిత అవగాహి, హితులకు సర్వ శుభములను ఇచ్చు వారు శ్రీ సార్**

7. PhD అయిపోయాక గొలగమూడి లో ఉండే ప్రేరణ శ్రీ సార్ సాయి కి పెట్టారు. అయితే సాయికి సార్ దగ్గరే, సార్ వాళ్ళ ఇంట్లోనే ఉండాలని ఉద్దేశ్యము (తప్పితే ఉండ లేని భావన). సర్వజ్ఞులైన (పరేంగిత అవగాహి అయిన) శ్రీ సార్ ఆ విషయం చెప్పకనే గ్రహించి కనీసం ఏ విధమైన లౌకిక ఆలోచన లేక శ్రీసార్ పూజా మందిరం, ముందు రూమ్ కలుపుకొని, వెనకాల ఇంకొక రూమ్ నిర్మాణం చేసి మొత్తం మూడు ఒక పోర్షన్ గా సాయి నివాసానికి, పెళ్లి తర్వాత కూడా నివసించేందుకు వసతి కల్పించారు. మనం లౌకిక ఊహకు అందని విధంగా శ్రీ సార్ అక్కడ సాయి నివసించడానికి అంతటి నిర్మాణం చేసినా, సాయి నుంచి ఒక రూపాయి ఎప్పుడు ఆశించింది లేదు. సాయి కూడా నిర్మాణానికి అసలు ఇచ్చింది

లేదు. తరువాత అచ్చటనే సాయి ఇంచుమించు రెండు సంవత్సరాలు ఉండడం జరిగింది. అన్ని రోజులలో కూడా సార్ ఎప్పుడు అడిగినది కానీ, డబ్బు విషయమై మాట్లాడింది కానీ లేదు. సాయి సార్ కు ఇచ్చేవి (దక్షిణ) సాయి మాస్టర్ నిలయంకు ఇచ్చేవారు.

**శ్రీ సార్ అసలు వారి పరిధిలో ఉన్నవారిని తన వారు, స్వామి వారిగా భావించడమే కాని అన్యభావం రాదు / లేదు అనిపిస్తుంది**.

8. సాయి గొలగమూడి లో ఉండే రోజుల్లో రోజూ సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేసరికి పెరటి లోని ఆకుకూరను ఆకు, ఆకు కోసి శ్రీ సార్ తో పాటు సాయికి కూడా వలిచి రోజంతటికీ కూరకు మెండుగా సరిపోయే అంత మొదటి గది కిటికీ లోంచి లోనికి వేసేవారు. అంతటి ఆకు అంత ఆకు, ఆకు కోయాలి అంటే కనీసం గంట పైన కచ్చితంగా పడుతుంది. **రోజూ అంత సమయం వెచ్చించి తనే సేవకులకు సేవచేయుటం శ్రీ సార్ కే చెల్లింది.** "నీ భక్తుల దాసుని" అన్నమాట ఆచరణలో భోధించిన సద్గురువు శ్రీ సార్. సాయికి శ్రీ సార్ ప్రసాదం అయిన ఆ ఆకుకూర వల్లనే ఆరోగ్యం సరి అయ్యింది, మోషన్ ఇబ్బంది తొలగింది. ఇట్టి శ్రీ సార్ కరుణ, కృపతో కూడిన సాధారణత్వం మరెక్కడా చూడ లేము అంటే ఆశ్చర్యం కాదేమో.

9. సాయి గొలగమూడిలో ఉండేటప్పుడు ఒక సమయంలో శ్రీ సార్ వారి ఇంటి ఆవరణలో ఆరు బయట పడుకునేవారు. శ్రీ సార్ ప్రక్కన పడుకోవాలని సాయి ఆరాటంతో సార్ మంచం ప్రక్కన కింద పడుకున్నాడు.  మరో రోజుకు కుక్కలు మొదలగునవి వస్తాయని, సాయి పడుకోడానికి ఒక బెడ్ లాంటిది ఉంటే బాగుంటుందని నాపరాయితో సార్ ఒక బెడ్ (పాన్పు) నిర్మించి, ఈ రోజు నుంచి  (సాయిని) దాని మీద పడుకోమన్నారు.  అలా కొన్ని రోజులు సార్ సాంగత్యంలో నిద్రించే అవకాశం శ్రీ సారే కల్పించారు. **కన్నతండ్రి కూడా అంత త్వరగా ఆలోచించి సమకూర్చలేరు.** అన్ని జీవుల్లో వెంకయ్య స్వామిని దర్శించటం శ్రీ సార్ ఆచరణలో అణువు అణువునా కనిపిస్తుంది.

10. తర్వాత కొన్ని రోజుల కు  సాయి మాస్టార్ నిలయంలో సేవకు ఎవరూ లేరు.  అప్పుడు ఎవరైన రాత్రి వచ్చిన వారికి సాయి మాస్టర్ నిలయం మూసి ఉండటం వల్ల ఇబ్బంది కలుగుతుందని శ్రీసార్ వారిలోని భగవంతుని సేవకై "సాయి మాస్టర్ నిలయం" బయట పడుకోవడం ప్రారంభించారు. "సాయిబాబా షిరిడీలో వసతులు లేని రోజుల్లో రాత్రి వచ్చినా సరే, భక్తులను ఒక లాంతరు తీసుకొని ఎదురుపడి "కౌన్ రే !" అనే పలకరింపు తో వారి సేవ చేసేవారు. తరువాత వారిని రాధాకృష్ణ ఆయీ ఇంటికి పంపేవారు. **ఇలా శ్రీ భరద్వాజ మాస్టర్ "సాయి మాస్టర్ నిలయం" కట్టించిన తర్వాత**

**కూడా మనం అలా చేయకుంటే శ్రీ మాస్టారు పాత చెప్పుకు పేడ అద్ది కొడతారు” అని చెప్పేవారు.** శ్రీ సార్ తో వారి మంచం పక్కనే నిద్రించిన అవకాశం శ్రీ సాయి కి ఆ సమయంలో కూడా కల్పించారు.

11. సాయి ఫ్రాన్స్ వెళ్లి వచ్చిన తర్వాత గొలగమూడిలో ఉందామని అనుకున్నప్పుడు శిరీష రావడానికి చిన్నపిల్లలతో రావడం ఇబ్బంది అని అనుకుంటే, శ్రీ సార్ ఒక్కరోజులో మొదటి రూమ్ లో ఒక గట్టు, సామాన్లు పెట్టుకునే ఏర్పాటు చేశారు (చేయించారు). **ఇలా తనకంటూ, తనదంటూ ఏదీ లేకుండా ఏదీ ఆశించకుండా జీవితం అంతా గురుసేవ గా చేయడం శ్రీ సార్ కే చెల్లింది.** “పరోపకారార్థం ఇదం శరీరం” అని శ్రీ దర్గా స్వామి వారిచే కీర్తించబడిన శిష్య శ్రేష్ఠులు శ్రీ సార్.

**శ్రీ సార్ సాధారణత్వానికి మచ్చు తునక:**

ఒకరోజు శ్రీ సార్ సైకిల్ మీద బియ్యం మూట తీసుకురావడానికి (సార్ వాళ్ళ అబ్బాయి) శేషయ్యను పంపుతున్నారు. సాయి ‘సార్!, సార్! నేను కూడా శేషయ్య తో పాటు వెళ్లి బియ్యం మూట తెస్తాను సార్!’ అంటే సార్ అన్నం పెట్టడం ఎంతవరకు వచ్చింది? అని అడిగారు. సాయి ‘కుక్కర్ పెట్టడం ఇప్పుడే అయింది’ అన్నాడు . సరే “నేను కుక్కర్ కడతాను, తలుపు వేస్తాను నీవు వెళ్ళు” అని చెప్పి వెళ్ళమన్నారు. సాయి అప్పుడే కూర తరగటం, కుక్కర్ పెట్టడం పూర్తి చేసి కూర తొక్కు వదిలేసే బయల్దేరాడు. **కుక్కర్ కట్టడానికి వెళ్ళినప్పుడు సార్ ఆ రూమ్ లో కూర తుక్కు చూసి అది**

**కూడా ఎత్తి వేశారు.** కనీసం సాయికి చెప్పను కూడా చెప్పలేదు. తర్వాత ఎప్పుడో సాయికి అది ఎరుక లోకి వచ్చింది. ఇంతటి సాధారణత్వం నరనరాలలో జీర్ణించుకుని, సంపన్నత్వం, సద్గురుసేవలతో పునీతులై మన మధ్య చరించిన శ్రీ సార్ స్మరణ నిస్సంశయంగా అత్యంత ఆనందకరము, పాపనాశకము.

**ప్రసాద్ కి సార్ చేసిన ఎన్నో విషయాలలో కొన్ని వ్రాస్తున్నాడు :**

- ప్రసాద్ కి వడదెబ్బ తగిలినప్పుడు ఏమీ చెప్పకుండానే సార్ చల్లటి మజ్జిగ త్రాగించి స్వస్థుడిని చేశారు.

- ప్రసాద్ కి ఒక ప్రమాదం తప్పినప్పుడు దడుపుజ్వరం వస్తే సార్ మందిప్పిచ్చి, పత్యం కూడా సారే స్వయంగా చేసి పెట్టి స్వస్థుడిని చేశారు.

- హైదరాబాద్ నివాసి సాయిలక్ష్మికి ఒళ్ళంతా కురుపులు వచ్చి శరీరం శిధిలమవుతున్నప్పుడు సార్ ఆమెకు సమయం ప్రకారం జ్యూస్ చేయటం, మందులు ఇప్పించటం మొ|| చేశారు

- కాళ్ళులేని ఒకభక్తునికి సాయి మాస్టర్ నిలయంలోకి వెళ్ళటానికి wheelchair లో ఏర్పాటు చేయటం.

- హైదరాబాద్ లో ఉండి సార్ పుస్తకాలు అన్నీ ప్రింట్ చేయిస్తాడు వెంకటేశ్వర రావు. అది సార్ సేవగా భావిస్తాడు. ఒకసారి అతను గొలగమూడి వస్తే సార్ ఆనందంగా వెంకటేశ్వర రావు వచ్చాడంటూ

భోజనానికి అరటి ఆకుకోసుకు రమ్మని ప్రసాద్ ను పురమాయించి అతనికి భోజనం వడ్డించారు. సేవకుడు, భక్తుడైన వారి కోసం భగవంతుని ఆనందమెంతటిదో! మరియు అసామాన్య సాధారణత్వం!

- హైమావతి (అమ్మలు) పెళ్లి చేసుకుని తన భర్తతో కలసి గొలగమూడి సార్ దర్శనం చేసుకుంటే ఆ దంపతులకు సార్ స్వయంగా వంట చేసి పెట్టారు. అంతేగాకుండా వారిద్దరూ భోజనం చేస్తున్నప్పుడు సార్ వారి ప్రక్కనే కూర్చుని కబుర్లు చెపుతూ కూర్చున్నారు. ఎంతటి అదృష్టమో! ఆ దేవ దేవుడే ప్రక్కన కూర్చోవటమూ, స్వయంగా ప్రసాదం ఇవ్వటమంటే!!

- వీధి కాలువలు త్రవ్విస్తున్నప్పుడు రోడ్డు ప్రక్కగా త్రవ్వారు. పూర్తి చేయటానికి కాలయాపన జరిగింది. ఆ సమయంలో స్వామి మందిరం మెయిన్ రోడ్ నుండి బ్రహ్మం గారి మఠంకు వెళ్లే దారిలో ఉన్న గుంటను దాటడానికి అక్కడ ఉండే వారు ఇబ్బంది పడుతుంటే సార్ ఒక భక్తుని చేత కాలువకు అడ్డంగా చెక్క వేయించారు. ఆ చెక్క వేసిన వెంటనే దాని మీద నడిచి వెళ్లిన ఒక వృద్ధురాలు ఆనందంగా కృజ్ఞతలు, ఆశీస్సులు ఇచ్చింది. అది చూసిన సార్ మురిసిపోయారు.

- సాయి మాస్టర్ నిలయంలో ఉండే ఆడ కుక్క కడుపుతో ఉంటే సార్ ప్రతిరోజూ ఆ కుక్కకు పంచదార కలిపిన ఉత్త అన్నం పెట్టేవారు.

## ఓం శ్రీ సాయిరాం

## సాయి శివ డైరీ నుండి సార్ సన్నిధి

8-10-2004

ఆదివారం రాత్రి వచ్చే ముందు రవి అన్నయ్యకు  రెండు వాంతులు అయ్యాయి. సార్ బాగా లేకుంటే ఉండి పోయి రేపు వెళ్ళమని చెప్పారు. పర్వాలేదు వెళ్ళిపోతాం అంటే మేము బయలుదేరే ముందు సార్ ఎర్రగడ్డ కొంచెం గిల్లి గానీ, గాటు గానీ పెట్టి వాసన పీలుస్తుంటే vomitting sensation ఆగిపోతుంది. బస్సులో వాంతులు కావు" అన్నారు. లోనికి వెళ్లి మళ్ళా వెంటనే ఒక ఎర్ర ఉల్లిపాయ తెచ్చి ఇచ్చి , మీరు వాడరు కదా అందుకు మీ దగ్గర ఉండదు అన్నారు. అలాగే ముందు సంపత్ వండుకోవటం గురించి, మెస్  గురించి మాట్లాడగా సార్ రూమ్ తీసుకుని వండుకొమ్మని, రూమ్స్ ఎక్కడ ఉంటాయో వివరాలు చెప్పారు. మద్రాస్ లో సార్ కి తెలిసిన  వాళ్ళు పేర్లు చెప్పి వారిని కలసి నేను చెప్పానని చెప్పమని, సార్ లెటర్ రాసి అడ్రస్ లు వ్రాసి ఇచ్చారు. స్వామికి చెప్పుకొని వెళ్ళు స్వామే ఇప్పిస్తారు" అన్నారు.

కరెంటు బిల్లులు 5,6 కట్టడం విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు అమ్మగారు అన్నీ పెనవేసుకుని తిరుగుతారు. ఆ “సాయి భరద్వాజ ఆశ్రమం”

జయమ్మ వాళ్ళు కట్టుకోలేరా? అంటే **"ఒంట్లో ఓపిక ఉంది కదా ఓపిక ఉన్నన్నాళ్ళు తిరుగుతాను. వాళ్లకు ఒక్క మాట చెబితే చాలు మీరు కట్టుకోండి అని. ఆ ఒక్క మాటే చెప్పలేను. నా బలహీనత అది"** అన్నారు.

6 -10 - 2004 : **(ఆచరించి బోధించే త్యాగ ధనులైన సద్గురుమూర్తి:)**

అన్నయ్య కోసం సార్ ఎప్పుడూ తినే రవ్వ 1/4 వ వంతు మాత్రమే తింటున్నారు. "సాయికి చెబుతున్నాను. నేను చేయొద్దా! అని అలా చేస్తున్నాను" అన్నారు. అలాగే ఎండు ద్రాక్ష తినడం మానేశారు. అటుకులు మానేశారు. పంచదార ఇప్పుడు అరస్పూనే వేసుకుంటున్నారట ( ఇది వరకు బాగా ఎక్కువగా తినేవారు). బాగా బలహీనమైనా, సన్నబడినా తినట్లేదు.

అదేవిధంగా బాగా నామస్మరణ చేయమని చెప్పి, అలా చెప్పడానికి ముందు నుండి సార్ బాగా చేయటం (పడక కుర్చీలో కూర్చుని) తరువాత గోధుమలు మొదలగునవి తీసి ప్రక్కన పెడుతూ నామస్మరణ చేయమని చెప్పి, సార్ కూడా కిలో గోధుమలు కొని చేయడం;

**ధ్యానం:** రోజు ఆలోచనలు రాకుండా కూర్చుని, వచ్చిన ఆలోచనలు వ్రాసుకొమ్మని మాకు చెప్పడానికి ముందు నుండి చేసి చెప్పటం. (అంతకుముందు సాయంత్రం హారతికి వచ్చేవారు. తరువాత నుండి 6 - 7 గంటల వరకు తప్పకుండా ధ్యానం చేస్తున్నారు.) మొదలగునవన్నీ ఒక వంక రామకృష్ణ పరమహంస- బెల్లం కథను తలపిస్తే, మరొకవైపు వారికి మనపై

గల అవ్యాజ కరుణను, మన రూపంలో ఉండే స్వామిని దర్శిస్తూ వారు స్వామికి ఆచరించే అనంతమైన నీ పద సేవను కోరితినో దేవా అనేదానికి కార్యశూరత్వంలో ప్రతిబింబిస్తుంది.

29-9-2004 :

ఈరోజు మధ్యాహ్నం “అన్నయ్యకు బాగుండాలని సంకల్పంతో స్వామికి pressure తీసుకు వద్దాం” అని ఒక గంట పాటు ధుని చుట్టూ ప్రదక్షిణలు అందరినీ కలుపుకొని (వేణు గారు, రవి, ప్రసాద్, నన్ను) చేశారు. తరువాత ప్రసాద్ ను, అన్నయ్యను, అమ్మను నెల్లూరు దాసు గారి వద్దకు హోమియో మందుకు పంపారు. అంతకు ముందు ఫోన్ చేసి దాసు గారితో అన్నయ్య విషయం చెప్పి, బస్ స్టాండ్ లో బస్సు వచ్చేవరకు సార్ అక్కడ అన్నయ్య తో కూర్చుని మాతో మాట్లాడారు.

4 -10- 2004:

అన్నయ్య గురించి మాకు బోధించడం గురించి సార్ ఇలా అన్నారు "సాయికి చెబుతున్నాను కానీ నేను చెయ్యట్లేదే అని ఇంతకుముందు తినే రవ్వ quantity ఓన్లీ 1/4 th మాత్రమే ఇప్పుడు తింటున్నాను. పంచదార అర స్పూనే వేసుకుంటున్నాను. ఎప్పుడూ ఆకలితో ఉండాల్సిందే!! ఏదో ఒకటి తింటున్నాము కనుక ఏం చనిపోము (తగ్గించి తినడం వలన). **మనసులో అనిపిస్తుంది కానీ ఎంత పెరికినా తినకుండా ఉండవలసిందే.**

**పెరకకుండా ఏం ఉండదు. విచక్షణా జ్ఞానంతో మనకు పనికి వచ్చేది కాదు అని వదిలేయాలి."**

28-11-2004(ఆడియో)

అన్నయ్య ఆరోగ్యం విషయమై హైదరాబాదు నుండి మూడు పెద్ద పెద్ద పుస్తకాలు నేచర్ క్యూర్ నుండి తెప్పించి చాలా వరకు చదివి అందులోవి చెప్పటం. (నేను ఆ రోజు ఉదయం వెళ్ళేటప్పటికి అమ్మగారు పుస్తకాలు బుక్ స్టాండ్ లో ఇవ్వటానికి సాయి ఉన్నాడా? అని అడిగారు. ఏమిటో కనుక్కొంటే అమ్మగారు ఏ పుస్తకాలు తీసుకుపోవాలో సార్ ను అడుగు అన్నారు. అప్పుడు చూస్తే సార్ involve అయ్యి ఆ పుస్తకం చదువుతున్నారు. ఆ మధ్యాహ్నం అంతా అదే చదివారు). మోషన్ ఫ్రీగా అవడానికి, వాతం చేయకుండా ఉండటానికి మొదలగు ఎన్నింటికో చెప్పారు. సార్ కి ఇబ్బంది లేకపోయినా అంత శ్రద్ధ తీసుకుని, ధనం ఖర్చు చేసి, కాలం వెచ్చించి, చదివి ప్రేమతో చెప్పటం (మనము ఎంతో మననం చూసి నేర్చుకోవలసిన, ఆచరించవలసిన విషయం).

**అడగకనే అవసరం గుర్తించి సేవ - ఋణానుబంధం**

నాన్నగారు గొలగమూడి వచ్చి ఉండటంతో, వంట చేసి ఆ గిన్నెలు అమ్మ తోమ లేకుండా ఉంది. అమ్మ స్వామి తో "నేను తోమటం పని చేయటానికి, నాకు ఓపిక లేక ఉన్నది" అని చెప్పుకున్నది. స్వామితో చెప్పుకున్న

సాయంత్రమే సార్ “మీరు ఇంక సామాన్లు తోమనవసరం లేదు. ఒక ఆమెను మాట్లాడాను. ఆమె పని చేయడానికి వస్తుంది అన్నారు” అమ్మతో. సార్ తో అమ్మ చెప్పకుండానే అవసరం గుర్తించి సారే అలా కుదిర్చారు. నిజానికి సార్ కి పనిచేసే వాళ్ల కోసం విచారించి, తిరిగి కుదర్చవలసిన అవసరం, అటువంటి ఆలోచన రావడం ఎలా సాధ్యం? స్వార్థపూరితుడనూ, కామాంధుడు అయినా నాకు ఇతరుల అవసరం గూర్చి అటువంటి ఆలోచన ఎప్పుడైనా వచ్చిందా?

తరువాత ఋణానుబంధం గురించి చెబుతూ ఈ విషయం గురించి ఇలా చెప్పారు: అమ్మకు పని చేసి పెట్టడానికి మనిషి కోసం వెతుకుతున్నాను. సాయి మాస్టర్ నిలయం వెనకవైపు ఒకళ్ళు బాగా పేదవారు ఉన్నారు. ఆ ఇంటి దగ్గర, ఈ ఇంటి దగ్గర కొంత కొంత అడుక్కుని పెట్టించుకో తింటుంటారు. ఆమె చేస్తుందేమో అని అడిగితే పని చేయమని చెప్పింది. వీలు కాదండీ అని. మన చాకలి వాళ్ళని అడిగితే ఆమె కూడా చేయనంది. అలాగే ఇంకో చాకలామె కూడుకి సరిగ్గా లేని వాళ్లే అడిగితే చేయనంది. మాకు వీలు కాదు అంది. ఇప్పుడు చేస్తున్న ఆమెను అడిగి అడక్కుండానే ఒప్పుకుని చేస్తానని ఒప్పుకొని వచ్చి గిన్నెలు తోమటం, బట్టలుతకటం పనిచేస్తోంది. మిగిలిన వాళ్లకు మనకు ఋణానుబంధం లేదు. కాబట్టి

వాళ్ళకి కూటికి ఇబ్బంది అయినా వచ్చి పని చేసి సంపాదించుకోవాలని బుద్ధి పుట్టడం లేదు. ఇప్పుడు ఒప్పుకున్నామెకు, మనకు ఋణానుబంధం ఉండటంతో ఈమె వెంటనే ఒప్పుకొని అన్ని చేస్తోంది. కాబట్టి ఎవరిపై ఎటువంటి భావము పెట్టుకోకూడదు" అన్నారు.

**" నీ భక్తుల దాసుని కరుణించును శ్రీహరి" ఆచరణాత్మక జీవనం :**

❖ సార్ వేణుగోపాల్ గారి ఇల్లు దగ్గరుండి కట్టించడమే గాకుండా శ్రీ సార్ కూడా ఎంతో శారీరక శ్రమ చేయటం.

❖ ఈ సంవత్సరం స్వామి ఆరాధన ముందు సాయి మాస్టర్ నిలయం బయట బాత్రూం, లెట్రిన్ లు కట్టించడం - ఆరాధనప్పుడు వచ్చే జనాలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని సార్ శ్రమించి ఆ టైంకి అవి పూర్తి చేయించడం.

❖ సాయి మాస్టర్ భక్త సమ్మేళనాలప్పుడు ఎలాగైనా మాస్టారు గురించి చిన్న చిన్న పుస్తకాలు విడుదల చేయాలని తపించి - అందుకు లీలలు సేకరించేందుకు, వ్రాత ప్రతులు సిద్ధం చేసేందుకు, టైపింగ్ కు పంపించి ప్రూఫులు దిద్దేందుకు, ప్రింటింగ్ చేసేందుకు ఎంతో కృషి చేశారు. ఆ పుస్తకాలన్నీ సమ్మేళనంలో అందరికీ ఉచితంగా ఇచ్చేవారు. ఈ కృషి అంతా అందరికీ మాస్టారు నిజతత్వం తెలియాలని, ఎందరో మేలు పొందాలని కాబోలు.

❖ స్వామి వద్ద మేలు పొంది ఎవరైనా తగు విధమైన కృతజ్ఞత భావం కలిగి ఈ స్వామిని దర్శిస్తూండటం, పారాయణ మొదలగునవి చేయకుంటే సార్ మళ్ళీ మళ్లీ  హెచ్చరించే వారు. కృతజ్ఞతా భావం లోపిస్తే మళ్లీ వాళ్లు నష్టపోకుండా (అంతకుముందు అలా నష్టపోయిన వారి గురించి ) వివరిస్తూ ఉండేవారు. సార్ వారి కోసమై తపన పడేవారు. మరీ వినకుంటే వదిలేసేవారు.

❖ వివిధ మహాత్ముల చరిత్రలు వ్రాసి దాని కొరకు - లీలలు సేకరించి వారి గొప్పతనం అందరికీ తెలియ పరిచి దానిద్వారా ఎందరో మేలు పొందేందుకు కృషి చేసేవారు. శ్రీ దర్గాస్వామి, నీలకంఠరావు పేట అనుభవాలు మొదట తెలియగానే తన వద్దకు వచ్చే వారికి ఆయన గొప్పతనం తెలియజెప్పి వారి దర్శనార్థం ఎందరినో పంపారు. కేవలం వారి ప్రోత్సాహం వల్లనే అమ్మ వాళ్ళు,  దమ్మపేట,చుట్టుప్రక్కల ఊళ్ళ వాళ్ళు ఎందరో వారి దర్శనం చేసుకుని, అప్పటి నుండి దర్గాస్వామి ద్వారా ఎన్నో మేళ్ళు పొందుతూ ఆనందమయమైన బాటలో నడుస్తున్నారు.

❖ ప్రతి నెల తనకొచ్చే పెన్షన్ భాగంలో చాలా భాగం మదర్ తెరిసా ఆశ్రమానికి, వాత్సల్య అనాధ బాలల ఆశ్రమానికి ఇవ్వటం.

- తన దగ్గర మందులు ఉంచుకొని ఎందరో పేదలకు - ఆ ఊర్లో వారికి, ఇతర ఊర్ల నుండి గొలగమూడికి వచ్చి అనారోగ్యమైన వారికి - విరోచనాలకు, జ్వరానికి వాటికి ఉచితంగా ఇస్తూ ఉండటం. అలాగే ఉచిత హోమియో డిస్పెన్సరీ నడిపించడం.
- ఎన్నో స్వామి పుస్తకాలు,మాస్టారి గురించిన పుస్తకాలు ఉచితంగా ఆసక్తిగల వారందరికీ ఇవ్వమని వచ్చిన వారందరికో ఇస్తూ ఉండటం.
- రాత్రనకా, పగలనకా సార్ తమ ఆరోగ్యము, అనారోగ్యాలతో సంబంధం లేకుండా అదే పనిగా కూర్చుని ఒక్కొక్కసారి పుస్తకాలు వ్రాయటం.
- వచ్చిన భక్తుల కోసం ఎంతో సమయం కేటాయించడం.
- సాయి మాస్టర్ నిలయం కనిపెట్టుకునే వారి మంచిచెడ్డలన్నీ ఇంటిలో వారి కన్నా ఎక్కువగా ప్రేమతో వారి అవసరాలన్నీ చూడటం.
- ఎన్నో విమర్శలు, వ్యతిరేకతలు ఎదుర్కొంటూ కూడా అందరికీ తప్పక తెలియవలసిన విషయాలు, ఏది తెలియకపోవటం వల్ల అందరం నష్టపోతున్నామో, మన కృషి బూడిదలో పోసిన పన్నీరు అవుతుందో అవన్నీ నిర్భయంగా, ప్రాణాన్ని కూడా లెక్కచేయక కరపత్రాల ద్వారా (పాంపేట్ల ద్వారా) చిన్నచిన్న పుస్తకాల ద్వారా తెలియజేసి ఎందరికో మేలు

చేయ సంకల్పించడం (దీనివలన సార్ కి నష్టమే కానీ ఏ లాభమూ లేదు. కానీ ఎందరికో ఉపయోగం అని పరోపకారార్ధం చేయటమే)


❖ తాము చక్కెర మానటం, నామ జపం చేయటం, రవ్వ చాలా తగ్గించటం టైం కి పూజ చేయటం, ధ్యానం చేయటం ఇతరులకు చెప్పవలసినప్పుడు, ఆచరింప చేసేందుకే.

❖ ఆరాధన సమయంలో - ముందు రోజు (23-Aug), ఆ రోజు(24-Aug), మరురోజు(25-Aug) టిఫిన్లు, భోజనాలు ఎంతో శ్రమ తీసుకొని ఏర్పాటు చేయించడం. ఆ మూడు రోజులూ క్లోక్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చినవారందరికీ సామాన్లు పెట్టుకొని, స్నానాలకి, ఉండటానికి వసతి కల్పించి హాయిగా స్వామిని సేవించుకోవడానికి అవకాశం కల్పించడానికి ఎంతో కృషి, శ్రమ తీసుకోవటం ఎందుకు?

❖ సాయి మాస్టర్ నిలయం కట్టించడం, పై మిద్దె వేయించటం, వేణుగోపాల్ గారి ఇల్లు కట్టడం.


❖ మొదట్లో ఎంతో ప్రెషర్ తెచ్చి అమ్మను గొలగమూడి రప్పించటం, సార్ ప్రక్క రూము ఇచ్చి, స్టవ్ కొనిపెట్టి, నెల నెలా రమ్మని ప్రోత్సహించి చేయించటం ద్వారా స్వామి కృపను పొందే అవకాశం కలిగించారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

❖ అన్నయ్య ఆరోగ్య విషయమై అడుగడుగునా ఈ ప్రపంచంలో ఎవ్వరూ పడనంత శ్రమ, ప్రోత్సాహం, కృషి చేయడం.

❖ గొలగమూడి స్వామిని సేవించుకొని వచ్చే అందరికీ అవసరమైన సదుపాయాలు వసతి మొదలగునవి ఎంతో ప్రేమతో చేకూర్చటం.

❖ శ్రీ సుధీంద్ర బాబు గారి లీలలు సేకరించి వాటిని పుస్తకంగా ప్రచురించారు. నిర్భయంగా అందరికీ ఉచితంగా పంచిపెట్టడం.

❖ గంటల తరబడి ఉత్తరాలు వ్రాయటం. ఎప్పటి జాబులకు అప్పుడే రిప్లై ఓపెన్ గా ఎంతో సమయం కేటాయించి వ్రాయడం. దాని ద్వారా తనకు ఒరిగేదేమీ లేదు. ఏ రోజు వచ్చిన జాబులకు ఆరోజు రిప్లై వ్రాశాకనే అన్నం తినటం.

❖ పుస్తకాలన్నీ PDF ఫైల్ లాగా పెట్టమని వాళ్లు డౌన్లోడ్ చేసుకుని ప్రింట్ అవుట్ తీసుకున్నా పర్వాలేదు అని చెప్పటం.

❖ **జపాన్ భాషలోకి స్వామి పుస్తకాన్ని అనువాదం చేసుకుని సార్ కి చెప్పగా, కాపీరైట్ అని ఏమీ పట్టించుకోక వారితో మీకు కావాలంటే మిగిలినవన్నీ కూడా ట్రాన్స్లేట్ చేసుకోండి, నాకు చెప్పనవసరం లేదు అనడం.**

❖ ఒకరు వారి సొంత ఖర్చుతో ఇంగ్లీషు స్వామి పుస్తకాలు ప్రింట్ చేయగా సార్ వాటన్నిటినీ ఫ్రీగా ఇస్తూ, స్వామి మనకు ఊరికినే ఇస్తే


మనమమ్ముకుంటే ముచ్చె తీసుకుని కొడతారు అని చెప్పి ఉచితంగా ఇవ్వటం.

❖ సార్ వారి ఇంటి ప్రక్క ఆమెకు ఇల్లు కట్టడం. ఆమె భర్త చనిపోయారు. వారి భర్త, అన్నదమ్ములు వేరు పడ్డారు. ఆమె ఇల్లు సరిగ్గా లేక వర్షానికి వాటికి ఎంతో ఇబ్బంది పడుతుంటే ఎవ్వరూ పట్టించుకోకుంటే సార్ కట్టిస్తారు. వేరొకరి ఇంటి ప్లాట్ కోసం వారు అంత శ్రద్ధ తీసుకొని శ్రమించాల్సిన అవసరం ఏముంది?

❖ మొన్న మాస్టర్ క్యాసెట్టు రాసింది చదివి చాలా బాగుందని “ఆధ్యాత్మికత” అనేవాడు ప్రతివాడు అది చదివి తీరాలని అమ్మగారు (శ్రీ భరద్వాజ మాస్టారి సతీమణి) వాళ్ళు ప్రింటింగ్ ఒప్పుకోకుంటే గురుపాదుకా పబ్లికేషన్స్ ప్రింటింగ్ అని వేయించి అందరికీ ఉచితంగా పంపిణీ చేస్తాను తీసుకెళ్ళి జైల్లో పెడితే పెట్టని అన్నారు.


❖ నారాయణ చేత పాలిటెక్నిక్ పూర్తి చేయించడం. మొదట కాలేజీలో చేర్పించిన తర్వాత వచ్చేస్తే సార్ మరల పంపించిన ఫెయిల్ అయితే, ఇంటి తాటాకులు పెరికి ఇల్లు కప్పుతున్న సార్ పని ఆపి వారు పాటించాల్సిన నియమాలు చెప్పి పంపించుట.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# శ్రీ సుబ్బరామయ్య సార్ లేఖలు

## శ్రీ సార్ లెటర్స్

27-07-2005 న సాయి సుబ్రహ్మణ్యంకి: (అనంత పద) సేవకై శ్రమించడం మన ధ్యేయంగా ఉండాలి

గొలగమూడి

27-7-05

డియర్ సాయి !

మొన్న నా స్వప్న సందేశం గుర్తుందా? బోరు విషయం, బావి లోతు చేయడమా అని దీక్ష చేయాలన్న రాత్రి - 10 అడుగుల శ్రీమహావిష్ణువు మౌల్డింగు – ఆమౌల్డింగ్ కు గల **పూలహారంలో V పూలమాల ఒక వైపు శ్రమతో సేవ, రెండవ వైపు సేవతో కైవల్యం** అని స్పష్టంగా కనిపించింది. డొనేషన్స్ పుస్తకములో వెనుక ఆ వృత్తాంతమంతా వ్రాశాను. శ్రమ చేస్తేనే సేవ కాదన్నమాట. గనుక శ్రమించడం మన ధ్యేయంగా నీ చదువు చదవాలి, నేను పుస్తకాలు విక్రయము, సత్సంగము, విజిటర్స్ విషయాలలో శ్రమ చేయాలి. అలా చేస్తేనే మనం కైవల్యం పొందుటకు అర్హులమై ఉంటాము. శ్రమ చేయించేది ఆయనే అయినా శ్రమ చేసే readyness మన దగ్గర ఉండాలి. సోమరితనం మానవుని ప్రథమశత్రువు అంటారు మాస్టారు. అది

దరి చేరకుండా మన శరీరాన్ని కంట్రోల్లో పెట్టుకోవాలి. వ్యాయామం, పుడ్డు చాలా చక్కగా యుక్త ఆహార వ్యవహారాలు ఉండాలి.

పె. సు.

********* సద్గురు దేవా శరణం శరణం *********

11-6-2002 న సాయికి : శ్రీ సార్ అనంతపదసేవ

గొలగమూడి,

11-6-2002

చిరంజీవి సాయి సుబ్రహ్మణ్యం గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం. WORK ALLOT చేశారని వినినందుకు చాలా సంతోషం. మాస్టారు గారు అంటారు - చేసే వాళ్లను చూస్తే బాబా ఇంకా పనులు ఇస్తూనే ఉంటారు. అయితే మనం దానిని ఒక చాలెంజుగా తీసుకొని బాబా మెప్పు పొందేంతగా చేయాలి. పనిని చూసి విడవకూడదు. అదే బాబా సేవ, అంతేగాని కర్పూర హారతులు మాత్రమే కాదు అని చెప్పేవారు. విద్యానగర్ మందిర నిర్మాణమప్పుడు పవళింపు హారతికై పోగలిగేవాడిని. ఉదయం వేకువజామున నుండి క్యూరింగ్ నీరు పోయాలి. 10 గంటల తరువాత కూలీలకు, పిల్లలకు అన్నం కూర సిద్ధం చేయాలి. కనీసం 3 సార్లు 3*4 kg వండాలి. పెద్ద అండా లేదు.

అన్నాలు తిన్నాక బొచ్చలు తోముకోవాలి. 3 గంటల నుండి 5 గంటల వరకు CURING కు నీరు – 5 గంటల తర్వాత మరలా వంట పని వడ్డింపులు ఇక హారతుల కెప్పుడు హాజరయ్యేది. ఆ మహానుభావుడు ఎందుకో గాని నన్ను మాత్రం హారతులకు రావడం లేదేమి? అని అడగలేదు. పనిలో INVOLVE అయ్యాక తీరిక లేదు. ఆయన పని అనే పరిశుద్ధమైన ఎరుకతో చేయి. PROJECT WORK కష్టమని ఎప్పుడు తలవవద్దు. అదే వారి సేవ అని ద్విగుణీకృతమైన ఉత్సాహంతో వారికి నమస్కరించి చేస్తూ ఉండు. ఆయనే నడిపిస్తాడు. అందరికంటే గొప్పగా వారి కృప పొందాలన్న ఒక్క ధ్యేయం ఉంటే వ్యామోహాలు, జిహ్వాచాపల్యాలు అన్నీ పోతాయి. ఇష్టమున్నా, లేకున్నా, తప్పుగా నైనా, సంక్షిప్తంగానైనా పూజ, పారాయణ, ప్రార్ధనలు మానకుండా చేస్తుండు. EXERCISE REGULAR గా చెయ్యి. JUST TO KEEP UP YOUR BODY IN TUNE WITH YOUR WORK.

తాత గారు చెప్పినవన్నీ అవసరం లేదు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా మీ కుండాలని ప్రార్థిస్తూ,

పెసల సుబ్బరామయ్య.

********* సద్గురు దేవా శరణం శరణం *********

**శ్రీమతి భావని గారికి 26-04-2000 న వ్రాసిన శ్రీ సార్ లెటర్ నుండి:**

6. మందిరంలో సేవచేసే ఆమెకు బాబా డబ్బు ఇచ్చేందుకు ఎవ్వరూ ఆక్షేపణ చెప్పకూడదు. బాబా డబ్బులేకుంటే మనమైనా కాస్త వేసుకొని ఇవ్వాలి. తప్పక ఆమెకు ఇవ్వండి, నా వాటాగా 50 రూపాయలు పుస్తకాల డబ్బులో తీసి ఇవ్వండి.

--------- సద్గురు దేవా శరణం శరణం ---------

05-02-2003 న దమ్మపేట భక్తున కు : మనకు మనం చేసే పని (అనంతమైన) స్వామి సేవ ఎప్పుడు అవుతుంది

గొలగమూడి

05-02-2003

నమస్తే సార్! నాకు 04-02-2003 న మీ Invitation అందింది. ఆ రోజు post లో వేసే వీలులేదు. 5th post చేస్తే 8th గాని అందదు గనుక వ్రాయలేదు. అందరికీ శ్రీ స్వామి వారి ఆశీస్సులు. లక్ష్మక్క గారికి మరీ మరీ చెప్పండి. నిరంతరము మనం చేసుకునే పనే అయినా అది స్వామి సేవ అని భావించి ఆ గుర్తుతో రాగ, ద్వేష, అసూయా భావాలు లేకుండా చేయడం నేర్చుకోవాలి. ఉద్యోగం, సేద్యం, వ్యాపారం, వంట, చదువు అన్నీ వారి సేవలేనని గట్టిగా హృదయపూర్వకంగా గుర్తించి చేయడమే సాధన. సాయి

కృప కల్గేందుకు మార్గము యాంత్రికము, లాంఛనప్రాయమైన పారాయణ, పూజలు మాని సజీవమైనవి మొదలు పెట్టాలి. లక్ష్మక్క గారు దీనిని వివరిస్తారు.

నమస్తే

పెసల సుబ్బరామయ్య

--------- సద్గురు దేవా శరణం శరణం ---------

## 16-07-01న సాయి సుబ్రహ్మణ్యంకు: అనంత పదసేవకు కావలసిన తర్ఫీదు

om

బాబు! ఏ పనైనా సక్రమంగా చేయాలంటే మన చేతిలోని పనిముట్టు IMPLIMENT మంచిదిగా ఉండాలి. అది ఎంత మంచిదైతే మనం పని అంత చక్కగా చేయగల్గుతాము. ఈ శరీరంతో మనం భగవంతునికి సేవ చేసి తరిస్తాము. ఇంజనీరు తన మేధా సంపత్తితో సేవిస్తే కార్మికుడు తన కండ బలంతో సేవిస్తాడు. ఎక్కువ తక్కువలు లేవు. గనుక నీవు నీ మెదడుకు మేత బెట్టి చక్కని ఇంజినీరు అయితే నీ ద్వారా దేశము అనబడు దైవ కార్యానికి మంచి సేవ దొరుకుతుంది. గనుక ఇప్పుడు నీవు చేయవలసిన పూజ, ధ్యానం అంతా చదువే. నీవు ధరించ బోయే IMPLIMENT పరికరాన్ని బాగా పదును పెట్టుకొని చక్కని IMPLIMENT తయారు

చేసుకోవాలి. అది భగవంతుడు మనకు నిర్దేశించిన పని. ఆ పని అత్యంత గొప్పగా నెరవేర్చేటట్లు చేయమని శ్రీ నాంపల్లిబాబాగారిని ప్రార్థించు. సత్ పౌరుడిగా నాకిచ్చిన కార్యాన్ని దేవునకు ఎంతో తృప్తి కలిగేటట్లు నెరవేర్చేటట్లు ఆశీర్వదించమని అడుగు. స్వార్థం నుండి దూరంగా ఉండి ధర్మాన్ని ఆచరిస్తూ, లోకంలో పొగడ్తలకు కీర్తి ప్రతిష్టలకు దూరంగా ఉండే నిగ్రహం ప్రసాదించమని అడుగు. అడగడమే గాక సాధ్యమైనంత వరకు నీ వైపు నుండి హృదయ పూర్వకమైన కృషి చెయ్యి.

నీకు ఏ మాత్రం తీరిక ఉన్నా నాకు తెలిసిన మాస్టారు అనే పుస్తకం మరల మరల చదివి, శత్రు మిత్రుల యెడల సమభావం, మానావమానాలలో సమతుల్యంగా ఎలా ఉండాలో బాగా ఆలోచించి మాస్టారి ఆచరణ ఎలా ఉండేది చూచి నేర్చుకో. చేతికి వచ్చిన ప్రతి పైసాను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చెయ్యి. శ్రీ బాబాగారి దగ్గరకు పోయినప్పుడల్లా పై ప్రార్థన చెప్పుకొని నిశ్చలంగా బాబా రూపాన్ని ధ్యానిస్తూ వారి సన్నిధిలో సాధ్యమైనంత సేపు ఉండు. వారి సన్నిధిలో మాటలు మాను. అలా చేస్తే వారి సన్నిధి మనకు చక్కగా ఉపయోగ పడుతుంది.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య